ప్రజాశక్తి
మంగళవారం 25 నవంబర్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

భూసేకరణను వేగవంతం చేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచనలు చేశారు. జాతీయ రహదారుల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కల్టెరేట్ నుంచి వీక్షణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా నుంచి వెళ్లే జాతీయ రహదారులు 544జి,167ఎ,16,544డి ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు అవసరైన భూసేకరణలో ఉండే కోర్డ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారుల పురోగతిని మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. బాపట్లలో రైల్వే ట్రాక్, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన భూసేకరణ విషయమై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. భూ సేకరణకు సంబంధించి రెవిన్యూ అధికారులు, రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి నివేదిక అందజేయాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు అదనంగా 2.53 ఎకరాల భూమి కోసం ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ రైల్వే అధికారులకు సూచించారు. చుండూరు మండలం మోదుకూరు, చుండూరు వద్ద లెవెల్ క్రాసింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో ప్రవహించే ఈస్ట్ తుంగభద్ర డ్రైన్, రొంపెరు రైట్ అర్మ్, సాఖీ డ్రైన్, గుంటూరు ఛానల్, గణపవరం స్వామి డ్రైన్, నల్లమడ డ్రైన్ ఆధునీకరణ పనులలో సమస్యలను అధిగమించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు గ్లోరియా, చంద్రశేఖర్, అద్దంకి, జె.పంగులూరు, చీరాల, పర్చూరు, కారంచేడు తహశీల్దార్లు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

కంకర, గ్రావెల్‌పై రాయల్టీ దెబ్బ

- టిప్పర్ కంకరపై రూ.13 వేల నుంచి రూ.17,500 పెరుగుదల
- ఉచితంగా తోలుకొనే వేస్టు గ్రావెల్‌పైనా రూ.2.200 బాదుడు
- జనానికి కూటమి ప్రభుత్వ కానుకలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

మైనింగ్ శాఖలో కూటమి సర్కార్ కొత్త సంక్షేమ పథకం ప్రవేశపెట్టింది. ప్రజలకు కొత్త కానుకలు ఇచ్చింది. మైనింగ్ శాఖలో రాయల్టీ వసూళ్ల ప్రైవేటు సంస్థకు అప్పగించారు. దీంతో వసూళ్లపర్వం మొదలైంది. మైనింగ్‌శాఖ రాయల్టీని సక్రమంగా వసూళ్ల చేయడంలేదనే సాకుతో ప్రైవేటు సంస్థకు ఇచ్చారు. ఇంకేముందీ వీళ్లుఎక్కడ బడితే అక్కడ చెక్‌పోస్టులు పెట్టారు. దేన్ని వదలకుండా వసూళ్ల చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రాయల్టీ వసూళు ్లలేదు. నిన్నటి వరకూ గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు గగ్గోలు పెట్టారు. ఇపుడు సామాన్యుడు ఎవరైనా చిన్న ఇల్లు కట్టుకోవాలంటే కంకర, మెరకకు ఉపయో

గించే గ్రావెల్ తోలుకోవాలంటే వేలల్లో అదనంగా బాదుడు తప్పడం లేదు. రాయల్టీ ఖచ్చితంగా వసూళ్ల చేస్తున్నారు. పెద్దపెద్ద కంపెనీలు, రియల్టర్లు, బిల్డర్లపై రాయల్టీ వేసి వసూలు చేస్తే ఫర్వాలేదు. ఇపుడు ప్రభుత్వం మంజూరుచేసే గృహాలు కట్టుకునే పేదలు కూడా రాయల్టీ కట్టక తప్పడం లేదు. ఫలితంగా కంకర రేట్లు పెరిగాయి. మొన్నటి వరకూ చీమకుర్తి ప్రాంతం నుంచి టిప్పర్ కంకర రూ.13వేలకు అమ్మారు. ప్రజలపై రాయల్టీ భారం లేదు. ఇపుడు రాయల్టీ కలిపి రూ.17,500 పెరిగింది. అంటే టిప్పర్ కంకరపై రూ.4500 రాయల్టీ పేరుతో వసూలు చేస్తున్నారు. ఒక్కసారిగా ఇంత పెరుగుదల సామాన్యులపై భారం కాదా?నిన్న జిల్లాకు వచ్చిన మంత్రి కొల్లు రవీంద్రను మీడియా ప్రశ్నించగా ఆయన ఏ సమాధానం చెప్పలేక ▶ 2లో

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

- అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 46.85 లక్షల మందికి పెట్టుబడి సాయం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

ప్రజాశక్తి- సంతమాగులూరు, అద్దంకి

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కషి చేస్తున్నట్లు తెలిపారు. సంతమాగులూరు మండలం కొమ్మలపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన 'రైతన్న సేవలో మన ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ రైతులతో మంత్రి సమావేశమయ్యారు. ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏటా రైతుల అకౌంట్లలో విడతల వారీగా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ. 46.85 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పథకం అమలుకు ఏటా ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందన్నారు. ఇనాం భూములు ఉన్న రైతులకు గత ప్రభుత్వం రూ.7 వేలు ఇచ్చిందని. కానీ కూటమి ప్రభుత్వం వారి ఖాతాల్లో రూ.14 వేలు జమ చేస్తుందని పేర్కొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్

విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

అద్దంకి మండలం నాగులపాడు గ్రామంలో నిర్వహించిన వివిధ అభివద్ధి కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 37 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్ఆర్ఇడి క్యాప్, నాబార్డు సంస్థల సహకారంతో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపార. ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహించే దిశగా దాతలు ముందుకొచ్చి సైకిళ్లను అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠశాలకు దూరం కాకుండా, తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండేందుకు, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సిఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5 వేలకు పైగా విద్యార్థులకు ఈ పాటికే సైకిళ్లను ఉచితంగా అందించామని మంత్రి వెల్లడించారు. ఇందులో అద్దంకి జూనియర్ ▶ 2లో

మాట్లాడుతున్న రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

▶ 3లో

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

▶ 8లో

ఆలూరులో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న సంస్థ ప్రతినిధులు

ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలం పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను త్వరితగతిన ఇవ్వాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు టెండర్ దక్కించుకున్న జిటి భరత్ సంస్థ ప్రతినిధులను కోరారు. ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేసే టెండర్‌ను దక్కించు కొన్న జిటి. భరత్ సంస్థ ప్రతినిధులు పరమిత రాయ్, అనిన్‌దితా రాయ్, దీపక్ బట్టాచార్య బందం కొత్తపట్నం మండల పరిధిలోని ఆలూరు మరియు అల్లూరు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఆలూరు, అల్లూరుతో పాటు సమీప గ్రామాలలోని పరిస్థితులు, ప్రజల జీవన విధానం, ప్రభుత్వ సంస్థలు, జనాభా, ప్రభుత్వ, ప్రైవేటు భూములు, రైతుల వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం బంద సభ్యులు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో ఫోనులో సంభాషించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ అన్ని విషయాలు పరిశీలించి ఎయిర్ పోర్టు ప్రాజెక్ట్ రిపోర్టును త్వరితగతిన అందించాలని బంద సభ్యులను కోరారు.

కంకర..గ్రావెల్‌పై రాయల్టీ దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

పోయారు. రాయల్టీ వసూళ్ళ స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రైవేటు సంస్థకు అప్పగించామని, గత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని కొనసాగించామని చెప్పారు.వాస్తవానికి గత ప్రభుత్వం నిర్ణయం చేసిందా?లేదా?అనేది స్పష్టత లేదు. ఆచరణలో ప్రైవేటు సంస్థకు అప్పగించలేదు. సామాన్యులపై టిప్పం కంకరపైనే రూ.4500 అదనపు భారం పడుతోంది. చీమకుర్తి ప్రాంతం నుంచి రోజుకు 400 టిప్పర్లు రవాణా అవుతోంది.దీంట్లో ప్రభుత్వ పనులకు 300 టిప్పర్లు ఉంటుందని చెబుతున్నారు. మిగతా 100 టిప్పర్లకు రాయల్టీ భారం తప్పదు. జనంపై నేరుగా భారం పడుతోంది. ఇక ఇళ్లముందు మెరకలు, నిర్మాణాల్లో పునాదులకు గ్రావెల్ వాడతారు. చీమకుర్తి నుంచి గ్రానైట్ వేస్ట్‌తోపాటు కొండల నుంచి గ్రావెల్‌ను ఈ అవసరాలకు వినియోగిస్తారు. ఇపుడు దీని పైనా రాయల్టీ వేశారు. టిప్పర్‌కు రూ.2200 వసూలు చేస్తున్నారు. వాస్తవానికి గ్రావెల్, మట్టి వంటివి గ్రామాల్లో ఉచితంగానే తీసుకుపోతుంటారు. తవ్వకం, ఎత్తుడు కూలి, రవాణా ఖర్చులు వంటివే జనం భరించాలి. ప్రస్తుం నిన్నటి వరకూ ఈ ఖర్చులతోనే గ్రావెల్ సరఫరా ఎంతనేది ఉంది. ప్రాంతాలను బట్టి దీని ధర ఉంది.ఇపుడు అదనంగా ఎక్కడైనా టిప్పర్‌కు రూ.2200 చెల్లించాలి. ఇది కూడా సామాన్యులపై నేరుగా రాయల్టీ రూపంలో వేసిన భారం. ఏదో రూపంలో ఆదాయం కోసం ఈ భారాలు వేస్తున్నారు. ఇవి కూటమి ప్రభుత్వం కంకర్,గ్రావెల్ వినియోగదారులపై తాజాగా వేసిన భారాలుగా చెప్పక తప్పదు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

నాగులపాడు గ్రామంలో రూ.30 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. స్థానికులకు అంకితం ఇచ్చారు. గ్రామ ప్రజల సామూహిక అవసరాలను తీర్చే వేదికగా ఈ కమ్యూనిటీ హాల్ నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన మంత్రి. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో విఫలం: కదిరి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు విమర్శించారు. సోమవారం శీలంవారిపల్లిలోని కదిరి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, 20లక్షల ఉద్యోగాలు పలు రకాల పథకాలు సరిగా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. అదేవిదంగా వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని అన్నారు. వైద్య విద్య చదవాలనుకునే పేద విద్యార్థులకు చంద్రబాబు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, షేక్ అహమ్మద్, నున్నా నారాయణ, అన్నంగి కన్నయ్య, జామకాల మాధవరావు, గంజరపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ టెస్ట్

ప్రజాశక్తి-కంభం రూరల్

మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ పరీక్షను ప్రారంభించినట్లు ఎంఈఓ-2 శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక అర్బన్ కాలనీ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఛాత్రోపాధ్యాయులతో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ పరీక్షను ఆయన పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలను ఈ పరీక్షల ద్వారా అంచనా వేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిఆర్పి మురళీమోహన్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు సహేరాబేగం, ఉపాధ్యాయులు అమీనాబీ, మహమ్మద్ రఫీ, రాధాకృష్ణ, ఛాత్రోపాధ్యాయుడు చరణ్ పాల్గొన్నారు.

రైతన్న వారోత్సవాలను శ్రద్ధతో నిర్వహించాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రైతన్న మీకోసం వారోత్సవాలను శ్రద్ధతో నిర్వహించాలని ఎంపిడిఓ తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంపై గ్రామస్థాయి బృందాలకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి పోతినేని వెంకట్రావు అధ్యక్షతన తహశీల్దార్ కే ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ తేళ్ల రవికుమార్ పాల్గొని వివిధ అంశాలపై వివరించారు. రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జిగా ఉన్న వ్యక్తి టీమ్ లీడర్‌గా ఏడుగురితో ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజూ మూడు గృహాలు ఒక క్లస్టర్‌గా ఒక్క రోజులో ముప్పై క్లస్టర్‌లు సందర్శించాలని అన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, పంటల ఎంపిక, దిగుబడి, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు, మార్కెటింగ్, వాతావరణ అంశాలు, రైతు ప్రయోజన పథకాలు వివరంగా తెలపాలని సూచించారు. ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందజేసి అందులోని పంచ సూత్రాలు, పలు ముఖ్య అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DILAWER KHAN** (Old Name), **S/o. RASUL KHAN** resident of WO.9, Flat-001, Sanjeev Shine Apt Munireddy Layout, Kadubisanahalli, Bengulur, Pin - 560103, Karnataka. have changed my name as **(New Name) MOHAMMAD DILWAR KHAN, S/o. RASUL KHAN.** Hence after my name is known as **(New Name) MOHAMMAD DILWAR KHAN, S/o. RASUL KHAN**

ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కార్యక్రమంలో మాట్లాడుతున్న రమేశ్ రెడ్డి

గిద్దలూరు మండలం నరవ బయనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు జెఎం శివప్రసాద్ అధ్యక్షతన ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 220వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిడతల రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆంగ్లేయులపై చేసిన తిరుగుబాటును వివరించారు. ఆ క్రమంలో గిద్దలూరు ప్రాంతంలో నరసింహారెడ్డి కార్యకలాపాలు, ఆయన కట్టడాలు, పరిపాలన, పోరాటం, ప్రాణత్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. నరసింహారెడ్డిని ఆదర్శవంతంగా తీసుకుని విద్యార్థులు సేవా మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ ప్రసాదు, లక్ష్మీ సుధ, రమాదేవి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వాడాలి

ప్రజాశక్తి-పీసీపల్లి

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికను పద్ధతులను వాడాలని పీసీపల్లి ఏవో ఎం రంగకృష్ణ అన్నారు. ఇందువల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు. సోమవారం రైతన్న' మీ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలన్నారు. నీటిని మరియు ఎరువులు పొదుపుగా వాడాలని తెలిపారు. సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఎక్కువ లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏఈఓ షాబానా ,వి ఏ ఏ శ్రావణి, టిడిపి అధ్యక్షులు వేమూరి రామయ్య, నాయకులు వై నాగేంద్రబాబు, మూలే సత్తిరెడ్డి, పులి ప్రతాప్, బోయపాటి రమేష్, కే వెంగయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయాలని ఎంపీడీవో శ్రీకృష్ణ అన్నారు. సోమవారం మడనూరు గ్రామ పంచాయతీ దగ్గర స్వామిత్వ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేసినట్లు తెలిపారు. వారందరికీ ఇంటి యాజమాన్యపు హక్కును ఇవ్వాలని అన్నారు. దాంతోపాటు ప్రతి ఇంటికి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షణం హద్దులు అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా ...కొలతలు వారు అనుకున్నట్టే ఉన్నాయా అనే దానిపై ప్రజలతో మమేకమై మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణమూర్తి మాట్లాడారు. వాయల బాలాజీనాథ్ (సెక్రెటరీ), శేషమ్మ సెక్రెటరీ-2 మేకల జకరయ్య, బత్తుల శ్రీనివాసరెడ్డి, బత్తుల శివరాం, షేక్ ఖాసిం, మనం శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి ఆధ్వర్యంలో ఘనంగా పడి భజన

ప్రజాశక్తి చీమకుర్తి

పడి భజనలో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి

జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నందిని దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప పడి భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక బూచేపల్లి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వందలాదిమంది అయ్యప్ప, శివమాల భక్తులు పాల్గొన్నారు. విశేష పూజలు నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నందిని దంపతులు, నర్రా ధనలక్ష్మి, బూచేపల్లి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 417/2025
in
OS No :81/2025

Between:-
సోమేపల్లి నాగేశ్వరరావు ......పిటీషనరు
మరియు
పుసులూరి ఫకీరయ్య ....రెస్పాండెంటు

To
పుసులూరి ఫకీరయ్య S/o లేటు నారాయణ
వీరన్నపాలెం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మాకు తెలియ జేయునది ఏమనగా ది.28-11-2025న ఉ.10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది : 28-11-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన మారెడ్డి కృష్ణ తేజ S/o మారెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, H.నిడమానూరు నాగులుప్పలపాడు మండలం అనువారు ఇచ్చిన వివరములు మేరకు యావన్మందికి తెలియజేయుట ఏమనగా

మా క్లయింట్ అయిన మారెడ్డి కృష్ణ తేజ తేది 10-11-2025న తన గ్రామము నుండి ఒంగోలుకు తన మోటార్ సైకిల్ పైవచ్చినారు.తన మోటార్ సైకిల్ పెట్రోల్ ట్యాంక్ పై ఉన్న జిప్ కవరు లో నాలుగు ఖాళీ ప్రామిసరీ నోటులు,మూడు ఖాళీ N.J స్టాంపులు, మరియు చెక్కునెంబరు 325546 అను కెనరా బ్యాంక్ SME బ్రాంచ్ ఒంగోలు ఖాళీ చెక్కును కవర్‌లో ఉంచి సదరు జిప్ కవర్‌లో పెట్టినారు. పై తెలిపిన ప్రామిసరీ నోటులు, N.J స్టాంపులు మరియు చెక్కు అన్ని ఖాళీవి అయిఉండి మాక్లయింట్ సంతకములు మాత్రమే ఉన్నవి. అదేరోజు సాయంత్రం 5గంటలకు ఒంగోలు లోని డిమార్ట్ వద్ద చూసుకొనగా కవరు కనిపించలేదు. కవరు ఎక్కడో పడిపోయినది అని అనుమానంగా ఉన్నది. ఎంతవెతికిననూ దొరకలేదు. పైతెలిపిన దస్తావేజులు ఉన్న కవరు ఎవరికైనా దొరికిన యెడల వారి అనుకూలముగా వ్రాసుకుని ఉపయోగించు ప్రమాదం ఉన్నది.

కావున తెలియ జేయనది ఏమనగా పై తెలిపిన దస్తావేజులు ఉన్న కవరు ఎవరికైనా దొరికిన యెడల మాకు కాని మా క్లయింట్ గాని తెలియజేయగలరు. ఇందుకు భిన్నముగా ఎవరైనా సదరు దస్తావేజులును వారికి అనుకూలముగా ఉపయోగించిన యెడల మా క్లయింట్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొన బడునని తెలియజేయడమైనది.

ఇట్లు
ఐ.మల్లికార్జున రెడ్డి, ఐ.ఇన్దిర,
ఎ.శుభశ్రీ, ఎన్.గౌతమి
న్యాయవాదులు, ఒంగోలు

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 132/2025

బిట్వీన్ :-
శిఖాకొల్లి వీరాంజనేయులు ......వాది
V/s
ముప్పల సుబ్రమణ్యం .... ప్రతివాది

To
ముప్పల సుబ్రమణ్యం S/o ఆంజనేయులు,
పర్చూరు (Po) మరియు మండలం, బాపట్ల జిల్లా.

అను మీకు మీ అడ్రస్‌కు అనేకసార్లు ఈ దావా సమన్లు పంపిననూ చేరక తిరిగి వచ్చుచున్నందున ఈ పత్రిక ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టులో వాయిదా ది:27-11-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా : 27-11-2025
పర్చూరు
తేదీ : 24-11-2025

ఇట్లు
ఒగ్గిశెట్టి గోవిందరాజులు
వాది తరపు న్యాయవాది
పర్చూరు
Cell No : 9866806098

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 81/2025

Between:-
సోమేపల్లి నాగేశ్వరరావు ..... వాది
మరియు
పుసులూరి ఫకీరయ్య ......ప్రతివాది

To
పుసులూరి ఫకీరయ్య S/o లేటు నారాయణ
వీరన్నపాలెం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు గల దావాను మీ పై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందునఈప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.28.11-2025 న ఉదయం 10-30 ని?లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది :- 28-11-2025

ఇట్లు
రావి సత్యనారాయ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 130/2022
AS No : 255/2018

Between
రావిపాటి శివలక్ష్మి(మైనర్)రిప్రజెంటెడ్
బై మదర్ ఖాసింబి ... పిటిషనరు /అప్పిలెంటు
వర్సెస్
రావిపాటి మోహనరావు వగైరాలు ... రెస్పాండెంట్స్

నోటీసు

To
షేక్ నన్నేబి
W/o షేక్ కాలేషా ,శ్రీరామ్మూర్తి క్లబ్ దగ్గర, అద్దంకి.

పై నెంబర్ అప్పీలులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం పేపరు ప్రకటనకు ఆర్డరు వేసి ఉన్నారు వాయిదా తేదీ 12-12-2025 న ఉదయం 10.30నిమిషాలకు మీరు గానీ మీ అడ్వకేట్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలపగలరు లేని యెడల మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
తేది : 24-11-2025

ఇట్లు
K.చంద్రశేఖర్
పిటిషనరు తరపు న్యాయవాది
ఒంగోలు

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

మండలంలో ఇళ్లు లేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ సీఎస్‌పురం, ఉప్పలపాడు, నల్లమడుగుల, ఆర్కెపల్లి మిట్టపాలెం, కె.అగ్రహారం, డిటిపల్లి, రేగులచెలక, గుంత చెన్నంపల్లి గ్రామాల పరిధిలోని ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ గతంలో అనేక పర్యాయాలు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. అయినా ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించలేదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పలు గ్రామాల పరిధిలోని దళితులకు స్మశాన స్థలాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. 1235 జీఓ ప్రకారం స్మశాన స్థలాలు కేటాయించాల్సి ఉండగా అధికారులు ఈ విషయం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, దళితులకు స్మశానవాటికలు కేటాయించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ వాసుదేవ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆర్.వాసుదేవరావు మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం సచివాలయాలలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి స్థలాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్మాలపాటి మాల్యాద్రి, ఊసా రాజ్యలక్ష్మి, సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, మారంరెడ్డి రత్నారెడ్డి, పొదిలి నరసింహులు, జి.ఏసుదాసు, కలివెల థామస్, సిహెచ్ అంకమరావు, అంకేపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఎలమందల ముసలయ్య, ఎస్.కె అజిద్ బాషా, బి.జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడు ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న రఫీ

ప్రజాశక్తి-మార్కాపురం

పోక్సో కేసులో నిందితుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మార్కాపురంలో జరిగింది. పట్టణంలోని నాగులవరం రోడ్డులో నివాసముంటున్న షేక్ రఫీ(25) సోమవారం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా.. రఫీపై ఆదివారం రాత్రి మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదయింది. పట్టణ శివార్లలోని నాగులవరం రోడ్డులో నివాసముండే రఫీ తన నివాసం పక్క ఇంట్లో ఉండే బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించడంతో బాలిక తల్లిదండ్రులు ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణ పోలీసులు రఫీపై పోక్సో కేసు నమోదు చేశారు. అయితే రఫీ సోమవారం ఉదయం తన నివాసంలోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రఫీ తల్లి మహబూబ్‌బి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని, ఎవరైనా కొట్టి ఉండొచ్చు అని, దర్యాప్తు చేయాలని ఆమె కోరారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సైదుబాబు చెప్పారు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం : మార్కాపురం రైల్వే స్టేషన్ నుంచి తర్లుపాడు వైపునకు వెళ్లే మార్గమధ్యంలో 144 నెంబర్ రాయి వద్ద సోమవారం గూడ్స్ రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున గుంటూరు వైపు నుంచి నంద్యాల వైపు గూడ్స్ వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా వ్యక్తి రైలు ఎదురుగా వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడని రైల్వే ఎస్ఐ కాసు వెంగలరెడ్డి తెలిపారు. మృతుడు త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామానికి చెందిన కొదమల కృపాలు(50)గా గుర్తించినట్లు తెలిపారు. సమాచారం కుటుంబ సభ్యులకు అందించామన్నారు. వ్యక్తిగత కారణాలతో మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెంగళరెడ్డి చెప్పారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దర్శి : గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన దర్శిలోని కురిచేడు రోడ్డులో జరిగింది. కురిచేడు రోడ్డులోని ఎన్ఎస్‌పి కాలువ బ్రిడ్జి కింద 40 నుంచి 45 సంవత్సరాలు గల వ్యక్తి మృతదేహం గుర్తించి దర్శి విఆర్‌ఓ రాయవరపు శ్రీనివాసరావు పోలీసులకు రిపోర్టు ఇచ్చారు. దర్శి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. ఒంటిపై ఎటువంటి దుస్తులు కానీ, పుట్టుమచ్చలు కానీ, ప్రత్యేక గుర్తులు కానీ కనిపించడం లేదు.

తిరుపతిరెడ్డికి ఎమ్మెల్యే ఉగ్ర నివాళి

ప్రజాశక్తి-సిఎస్.పురం : సిఎస్.పురం మండల సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తండ్రి చెరుకుపల్లి తిరుపతిరెడ్డి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర పాల్గొన్నారు. తిరుపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సిఎస్.పురం సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, మన్నేపల్లి శ్రీనివాసులు, మండలంలోని పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.55 లక్షలు

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయానికి ఆదివారం రూ.1,55,460 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో గిరిరాజు నరసింహాబాబు తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.66,550, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,830, శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.54,964, స్వామివారికి పంచామృత అభిషేకము నిర్వహణకు రూ.5,116, స్వామి వారికి శ్రీపాద కానుకల వలన రూ.6 వేలు వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకమునకు సీఎస్‌పురంకు చెందిన గుర్రం పెద్ద మస్తాన్, మౌనిక దంపతులు, కుమార్తె హేమశ్రీ, కుమారుడు దేవాన్షలు రూ.10,116 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ లైబ్రరీ ప్రారంభం

ఓపెన్ లైబ్రరీని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జవహర్

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి లయన్స్ క్లబ్, గెలాక్సీ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఓపెన్ లైబ్రరీలను లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు పుస్తక పఠనం చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్ పి.విజయకుమార్ రెడ్డి, వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీనారాయణ, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువాది బదరీ నారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారథి, గెలాక్సీ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండవీటి ఏడుకొండలు, మాజీ అధ్యక్షులు నూనె హేమ సుందర్రావు, నూకల సురేంద్ర, చల్లగళ్ల హనుమంతరావు, కార్యదర్శి ఎస్.అంజిరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

సిఎం లేఖను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-సిఎస్.పురం

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సిఎస్.పురం మండలం ఉప్పలపాడు కంభంపాడులో రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమం, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండు విడతల ప్రయోజనాలను గురించి లబ్ధిదారులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం అన్నదాతల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం ఈ డోర్-టు-డోర్ ప్రచారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిన లేఖను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, వ్యవసాయశాఖ ఏడిఏ జైనులుద్దీన్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సిఎస్.పురం సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప్పలపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు ఇసుకపల్లి తిరుపతయ్య, బత్తుల వెంకటాద్రిచావా శేఖర్, లాయర్ శ్రీను పాల్గొన్నారు.

పెద్దపులి సంచారం వీడియో హల్‌చల్

పాత వీడియో అని తేల్చిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలంలో రామతీర్థం కొండల ప్రాంతంలో ఏపీ మిడ్ వెస్ట్ డంపింగ్ పరిసరాలలో పెద్దపులి సంచరిస్తుందని ఓ వీడియో వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేసింది. వివరాల్లోకి వెళితే.. సోమవారం మధ్యాహ్నం మండలంలోని ఆర్ఎల్ పురం, చీమకుర్తి పరిసర ప్రాంతాలలో పలువురి వాట్సాప్‌లకు గ్రానైట్ డంపింగ్ పరిసరాలలో పెద్దపులి తిరుగాడుతున్నట్లు వీడియో వచ్చింది. ఈ వీడియోలను ఆయా గ్రూపుల వారు విస్తృతంగా ఇతర గ్రూపులకు పంపారు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సాయంత్రం గిద్దలూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి ఈ వీడియో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పాత వీడియో అని తేల్చి చెప్పారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా సిఐటియు నిరసన

మాట్లాడుతున్న చిరుపల్లి అంజయ్య

ప్రజాశక్తి-దొనకొండ

లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా మండల సీఐటియు ఆధ్వర్యంలో స్థానిక ముఠా కార్మికులు సివిల్‌సప్లయి గోడౌన్ వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటియు మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్‌కోడ్స్ ఉంటే కార్మికులకు పని గంటలు పెంచటం, వేతనాల కోసం పోరాడే హక్కులను కొల్పోతారన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు సీఐటియు ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకుడు కుందుర్తి చిన్ననర్శింహులు, కార్మికులు గుడిమెట్ల ఆదాము, పోరుమామిళ్ల వెంకటేశ్వర్లు, రామయ్య, పోరుమామిళ్ల కోటేశ్వరరావు, కటికల రాజయ్య, మువ్వా వెంకటరాజు, పుణ్యబోయిన పెద్దగురవయ్య, సుంకేసుల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీహోల్డ్ నిషేధం కొనసాగించాలి

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదల భూములు పెద్దలకు కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ నిషేధం కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక పంగులూరు కృష్ణయ భవనంలో సోమవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి తన్నీరు సుజాత అధ్యక్షత వహించారు. ఫ్రీహోల్డ్ భూముల నిషేధం రద్దు పేదలపై ప్రభావం అనే అంశం మీద కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ భూములు ఫ్రీ హోల్డ్ కల్పించడం అంటే పేదల చేతుల్లో నీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటమేనని పేర్కొన్నారు. పేదలకు వ్యతిరేకమైన ఈ జీవోను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు గత కార్యక్రమాల సమీక్షను, భవిష్యత్తు కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగుల చెన్నకేశవులు, వేమ కొండయ్య, మొండెం అంజయ్య, వి.సుబ్బారావు, జె.ఎలమంద, పంజా చెన్నయ్య, ఎం.శ్రీను, జి.భవాని, కె.ప్రభుదాసు, కె.మణి, పి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ నుంచి డబ్బులు ఇప్పించండి

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నల్ల బర్లీ పొగాకు రైతులు

ప్రజాశక్తి - పంగులూరు

రైతుల దగ్గర నుండి నల్లబర్లి పొగాకు కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ నుండి వెంటనే డబ్బులు ఇప్పించాలని కోరుతూ తహశీల్దారు పి సింగారావుకు నల్లబర్లీ పొగాకు రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడారు. ప్రభుత్వం రైతుల దగ్గర నుండి నల్లబర్లి పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించిందని, కొనుగోలు చేసేటప్పుడు అధికారులు 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ చేస్తామని చెప్పారని అన్నారు. అయితే పొగాకు కొనుగోలు చేసి నాలుగు నెలలు దాటిన కొంతమంది రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ కాలేదని చెప్పారు. జిల్లాలో సుమారు రూ.30 కోట్లు రైతులకు రావాల్సి ఉందని అన్నారు. దీనిపై మార్క్‌ఫెడ్ అధికారులు, పాలకులు ఎవరూ పట్టించుకోవట్లేదని అన్నారు. ఎక్కువ మంది కౌలు రైతులకే డబ్బులు రావాల్సి ఉందని అన్నారు. పంటలు సాగు చేసేందుకు రైతులు అందిన దగ్గర అల్లా అప్పులు తీసుకొచ్చి సాగు చేశారని, ఇప్పుడు అప్పుల వాళ్ళు అడుగుతుంటే సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని అన్నారు. ఖరీఫ్ సీజన్ దాటిపోయి రబీ సీజన్లో ఉన్నామని, రబి పంటల సాగుకు పెట్టుబడులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పుడు రైతులకు డబ్బులు అందిస్తే, పెట్టుబడులకు వాడుకుంటారని, అప్పు ఎవరిని అడక్కుండా సరిపోతుందని చెప్పారు. రైతుల కష్టాలు గమనించి తక్షణమే ప్రభుత్వం నుండి పొగాకు డబ్బు ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. అంతకు ముందు తహశీల్దారు కార్యాలయం ముందు రైతులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మాజీ అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, కౌలు రైతు సంఘం నాయకులు రమేష్, మద్దినేని సురేష్, మద్దినేని గోపి, ఎం పెద్దబాబు, బి సుబ్బారావు, పి సుబ్బారావు, బి చరణ్, నతానియేలు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న బర్లీ పొగాకు రైతులు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - రేపల్లె

కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండు సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్, ఆటో, ముఠా, రైస్ మిల్, రిక్షా, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు కేంద్రం తీసుకు వచ్చినా 4లేబర్ కోడ్లు అమలుపై జిఒ కాపీలు ధగ్నం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వాతంత్రం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు మార్పు చేసి కార్పొరేట్ వ్యాపారవేత్తలు, పరిశ్రమ అధిపతులకు కార్మికవర్గాన్ని బానిసలుగా చేసే 4లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికవర్గానికి మేలు చేస్తున్నట్లు ప్రచారం చేయటం సిగ్గుచేటని అన్నారు. లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం సంఘం పెట్టుకునే హక్కును ఆంక్షలుతో తూట్లు పొడుస్తున్నారని అన్నారు. చట్టపరంగా సమ్మె చేసినప్పటికీ 8 రోజులు వేతనం కట్ చేయటం, సమ్మెకు యాజమాన్యం అనుమతి ఉండాలని, పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని 12 గంటలకు మార్పు చేస్తున్నారని అన్నారు. మహిళలతో రాత్రిపూట పని చేయించేలా మార్పు చేశారని అన్నారు. పెన్షన్ సామాజిక బాధ్యతగా ఉన్న దానిని నో పెన్షన్‌గా మార్పు చేశారని అన్నారు. పర్మినెంట్‌గా భర్తీ చేయాల్సిన ఉద్యోగాల్లో తాత్కాలిక కార్మికులను నియమిస్తూ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇంతటి ప్రమాదమైన లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నవంబర్ 26న కార్మిక, కర్షక, రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు ఎన్వి సాగర్, శివప్రసాద్, కె ఆశీర్వాదం, యు రామకృష్ణ ప్రసాద్, పి విజయ్ బాబు, కె చిట్టిబాబు, ఎం వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



జీవో కాపీలు దహనం చేస్తున్న నాయకులు

మార్టూరు రూరల్ : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3నల్ల చట్టాలు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలు రద్దుచేసి 4లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకించాలని కోరుతూ మార్టూరులో నవంబర్ 26న నిరసన జరుగుతుంది రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసినట్లు రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరవల్లి కృష్ణమూర్తి, పేరు నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.

పేదల నివాసాలు ఖాళీ చేయొద్దని వనతి

ప్రజాశక్తి - బాపట్ల

యేళ్ళ తరబడి శాశ్వత నివాసాలు ఏర్పర్చుకుని చేపలు పెట్టి జీవనాధారంగా జీవనం సాగిస్తున్న 35 కుటుంబాలను పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో నివాసాలు ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని సిఐటియు నాయకులు కె శరత్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇళ్ళు ఖాళీ చేయొద్దంటూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం బాధిత మహిళలు కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ వద్ద బాధిత మహిళలతో కలిసి ఆయన మాట్లాడుతూ మండలంలోని అడవి పంచాయితీ పరిధిలో సూర్యలంకలో ఏళ్ల తరబడి కడలిని నమ్ముకుని చేపల వేట చేసుకుంటూ చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 35 కుటుంబాలు జీవిస్తున్నారని అన్నారు. పర్యాటకం పేరుతో పేదలెవరు ఆ ప్రాంతంలో నివసించే అర్హత లేదంటూ ధనికులు, బడా వ్యాపారవేత్తలు విలాసవంతమైన జీవితం జీవించడానికి పేదలు అడ్డుగా ఉన్నారని, ధనవంతులు ఉండే ప్రాంతాల్లో నిరుపేదలు ఉండటానికి వీలు లేదంటూ ఇళ్ళు ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారని అన్నారు. ఎవరికి ఆర్జీల ద్వారా విన్నవించుకున్న సమస్య సమస్యగానే ఉందని అన్నారు. పర్యాటకం పేరుతో ఈపాటికే ఉన్నచోట నుండి అధికారులు దౌర్జన్యంగా వెళ్లిపోమంటే ఎక్కడికి వెళ్ళాలని జాలర్లు వాపోతున్నారు. ఇప్పుడు ఉంటున్న ప్రదేశాన్ని పర్యాటక అభివృద్ధికి 25 ఎకరాలు ఇచ్చామంటూ తక్షణమే ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జీవనోపాధి దృష్ట్యా ఉన్నచోటే పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మి, తిరుపతమ్మ, స్వాములు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తున్న మత్స్యకార మహిళలు

ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎస్‌టియు మండల అధ్యక్షునిగా కరుకుట్ల కిరణ్ ఎన్నికయ్యారు. స్థానిక ఎస్‌టియు కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా సిగిరిశెట్టి వేణుగోపాల రావు ఎన్నికయ్యారు. పిట్టలవానిపాలెం అధ్యక్షుడు ఈమని సాంబశివరావు ఎన్నికల పరిశీలకునిగా వ్యవహరించారు. ఆర్థిక కార్యదర్శిగా ఎం మాణిక్యాలరావు ఎన్నికయ్యారు. ఎంపికైన నూతన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సౌకర్యాల కల్పన కోసం నూతన కమిటి కృషి చేయాలని కోరారు.

కరుకుట్ల కిరణ్

కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని నాగులపాడులో పలు కుటుంబాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పచ్చవ రమాదేవి, సింగయ్య, కొప్పుల కోటయ్య, జ్యోతి సుబ్బులు, మంగమూరి బ్రహ్మయ్య, మంగమూరి అరుణ, వేముల వసంతరావు మాతృమూర్తి వీరంతా అనారోగ్యంతో బాధప డుతుండటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు కరి పరమేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వెబ్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - చీరాల

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వైఎ మహిళా డిగ్రీ కాలేజీలో స్కిల్ హబ్ సెంటర్ నందు వెబ్ డెవలపర్ కోర్సులో 3నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎం మాధవి తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మురళి తెలిపారు. ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్ అందిస్తున్నట్లు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఎం హారిక తెలిపారు. వివరాలకు 79814 43777 నంబరులో సంప్రదించాలని కోరారు.

కరపత్రం ప్రదర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

26న నిరసన కార్యక్రమం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న నిర్వహించే నిరసనను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు కోరారు. స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్లో సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు రైతు సంఘం నాయకులతో కలిసి నిరసనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బోడెంపూడి సూరిబాబు, శేషాద్రి పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ శిక్షణకు ఎంపిక

ప్రజాశక్తి - ముండ్లమూరు

కాకి స్వర్ణలత

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన కాకి స్వర్ణలత మండలంలోని వేముల జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేయుచున్న కాకి స్వర్ణలత ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికయ్యారు. వీరు డిసెంబర్ 5 నుండి 10 వరకు ఎడ్యుకేటర్ అండ్ టీచర్స్ వర్క్ షాప్ నిమిత్తం ఛండీఘర్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరుగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు హాజరై సైన్స్ పరంగా తాము తయారు చేసుకున్న ఇన్నోవేటివ్ ఐడియాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అరుదైన అవకాశం దక్కించుకున్న తమ పాఠశాల ఉపాధ్యాయురాలిని హెచ్‌ఎం గుంపుల టాన్య, మిగతా సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా టాన్య మాట్లాడుతూ ఈ వర్క్ షాపుకు హాజరై సైన్స్ పరంగా మరిన్ని విషయాలు తెలుసుకొని వాటిని విద్యార్థులకు చేరవేయటం ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత ఆసక్తి పెంపొందించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా డిఇఒ ఎ కిరణ్ కుమార్, ఒంగోలు డివిజన్ ఉప విద్యాధికారి ఎ చంద్రమౌళీశ్వర్, ఎంఇఒ షేక్ కాలేషావలి ఆమెకు అభినందనలు తెలిపారు.

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నాగబాబు

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - చీరాల

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రమాదంలో మరణించిన చీరాల బండపాలెంకు చెందిన జనసేన సభ్యులు ముత్తుకూరి వెంకట బాలసాయి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్వయంగా అందజేశారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యుడు ఆలా శ్రీధర్ సమన్వయంతో ఈ చెక్కుల పంపిణీ అందజేశారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని అన్నారు. జనసేన సభ్యులైన దివంగత బాలసాయి తల్లిదండ్రులు ముత్తుకూరి మల్లేశ్వరి, ముత్తుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపశమనం ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పిఎసి చైర్మన్ నాదేళ్ల మనోహర్, జనసేన నాయకులు హరిప్రసాద్, షేక్ రియాజ్, ఆలా అనిల్, ఆలా శ్రీధర్, కత్తుల గోపి, జి నవీన్ పాల్గొన్నారు.

బండ్లమూడి బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం బండ్లమూడి దళితవాడ ఘటనలోని బాధితులను రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్. జవహర్ పరామర్శించారు. బండ్లమూడి దళితవాడను సోమవారం సందర్శించారు. అగ్రవర్ణాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించారు. జరిగిన ఘటన గురించి వివరాలు సేకరించారు.ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ బండ్లమూడి ఘటనకు సంబంధించిన పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిస్తానని పేర్కొన్నారు. దాడిలో గాయపడిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎకరా చొప్పున భూమి, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారని, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఆయన పేర్కొన్నారు. దాడిలో గాయపడిన మూడు కుటుంబాల వారికి ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు మంజూరు చేస్తామని తెలిపారు. బండ్లమూడి అగ్రవర్ణాల దాడిలో గాయపడిన

జవహర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

బాధితులపై పెట్టిన కౌంటర్ కేసులను తొలగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, ఒంగోలు ఆర్‌డిఒ లక్ష్మీ ప్రసన్న, చీమకుర్తి తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు సురేష్, విశ్వనాథన్, నాగరాజు, రామకృష్ణ,సాంబయ్య,వెంకటేశ్వర్లు,ఆనంద్ పాల్గొన్నారు.

దళితుల ఘటనపై చర్యలకు తీసుకోవాలని విజ్ఞప్తి

ఒంగోలు సిటీ : ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దళితులపై జరిగిన ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్. జవహర్‌కు కెవిపిఎస్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఒంగోలులో జవహర్‌ను కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.రామారావు కలిసి బాధితుల పరిస్థితిని వివరించి, ఘటనపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని కోరారు. జిల్లాస్థాయిలో ఎస్‌సి, ఎస్‌టి కేసులపై పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ శాఖల మధ్య సమన్వయం లేక అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం, సెక్షన్ల తొలగింపు, కౌంటర్ కేసులు, విచారణలో ఉద్దేశ్యపూర్వక ఆలస్యం లాంటి సమస్యలు ఉన్నట్లు తెలిపారు. ఆర్థిక సాయం, ఆస్తినష్టం పరిహారం ఇవ్వని కేసులు ఎక్కువగా ఉన్నాయని, వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా

బాధితుడిని పరామర్శిస్తున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ జవహర్

అమలు చేయాలన్నారు.

ఎఆర్‌పిఎస్ కృతజ్ఞతలు

బండ్లమూడి దాడి బాధితులకు అండగా నిలిచిన ఎస్‌సి కమిషన్ చైర్మన్ జవహర్‌కు ఎంఎస్ పిఎస్ కృతజ్ఞతలు తెలిపింది. చీమకుర్తి మండలం బండ్లమూడి మాదిగపల్లెలో దాడికి గురైన బాధితులను ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్. జవహర్ పరామర్శించి ధైర్యం చెప్పాడు. ప్రభుత్వం పూర్తి సహాయం అందిస్తుందన్న హామీ ఇవ్వడం పట్ల మాదిగ సంక్షేమ పోరాట సమితి (ఎంఎస్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ కతజ్ఞతలు తెలిపారు. జవహర్ ను కలిసిన వారిలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, పొగడ నారాయణ, సురేష్, ఇమ్మానియేల్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు పూలమొక్క అందజేస్తున్న అనిల్ కుమార్

ఎస్ఎస్ఎ ఎపిసిగా అనిల్ కుమార్

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

సర్వశిక్ష అభియాన్ ఎపిసిగా దాసరి అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు. అనిల్ కుమార్ నెల్లూరు జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటని లెక్చరర్‌గా పని చేస్తూ బదిలీపై ఎపిసిగా ఇక్కడ విధుల్లో చేరారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎపిసి అదనపు భాధ్యతలు నిర్వహిస్తున్న డిఇఒ కిరణ్ కుమార్ నంచి ఆయన భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమర్‌కు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య 146వ జయంతి పురస్కరించుకుని ఆంధ్రాబ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీ శక్తిసదన్‌లోని నిరాశ్రయ మహిళలకు నిత్యావసరాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజేశ్వరరావు, ఎపి మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ, సంఘ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిబి.రావు, రీజనల్ సెక్రటరీ పార్థసారథి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రత్నం, శేషగిరిరావు, త్యాగరాజు, స్వామి, బ్రహ్మయ్య నాళం నరసమ్మ, సింహాద్రి జ్యోతిర్మయి, బీరం అరుణ పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

అర్జీల పరిష్కానికి చర్యలు

డిఎస్‌పి రమణకుమార్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి వివి. రమణ కుమార్ తెలిపారు. జిల్లా పోలీసు కారాల్యయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను నుంచి పోలీసు అధికా రులు అర్జీలు స్వీకరించారు. వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యల అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సిఐ ఖాజావలి, వై.పాలెం సిఐ కె.అజయ్ కుమార్, పొదిలి సిఐ యం.రాజేష్ కుమార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

26న సుబ్బరామరెడ్డి జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి 78వ జయంతి ఈనెల 26న జరగనుంది. ఉదయం 10 గంటలకు ఒంగోలు రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. ఉదయం 10.30 గంటలకు అభిలాష్ హోటల్ సెంటర్‌లోని సుబ్బరామరెడ్డి విగ్రహానికి, 11 గంటలకు రైల్వే స్టేషన్ రోడ్డు పాత ఎస్‌బిఐ వద్ద ఉన్న మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి, 11.15 గంటలకు అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. కార్యక్రమంలో నాగారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి బెజవాడ సురేష్ రెడ్డి పాల్గొననున్నారు.

అర్జీలు గడువు లోపు పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోపు నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా పలువురు అర్జీ దారులతో మాట్లాడి అర్జీ పరిష్కారం విధానం గురించి వారి స్పందన తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఓ నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా.. లేదా అన్న విషయాన్నీ అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, విజయజ్యోతి, కళావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - అమృతలూరు,బాపట్ల జిల్లా

వరి ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని అమృతలూరు గ్రామంలోని రైతు సేవ కేంద్రం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అధికారులనుఆదేశించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యం క్వింటా ధర రూ.2,389, సాధారణ రకం ధాన్యానికి క్వింటా ధర రూ.2,369 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం క్వింటాకు రూ.69 ధర పెరిగిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఆన్ లైన్ ద్వారా మిల్లులు, రైతులను అనుసంధానం చేసినట్లు తెలిపారు. జిల్లాలో 117 రైతు సేవా కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

చేయనున్నట్లు తెలిపారు. రైతులు ముందుగా రైతు సేవ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. 73373 59375 వాట్సాప్ నెంబర్ కు హాయ్ అని పంపి స్లాట్ బుక్ చేసుకుంటే వారి మొబైల్ ఫోన్‌కు తెలుగులోనే సమాచారం వస్తుందన్నారు, రైతులు తమకు కేటాయించిన సమయంలోనే ధాన్యం తెచ్చుకోవాలన్నారు. ధాన్యం తెచ్చే రైతులు 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ ఎ.రామలక్ష్మి, పౌర సరఫరాల శాఖ డిఎమ్ శివ పార్వతి, తహశీల్దార్, ఎంపిడిఒ, పంచాయతీ సెక్రటరీ, , వ్యవసాయ. పౌరసరఫరాల శాఖ అధికారులు ఉన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి

కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్ట పరిహారం , కారుణ్య కోటా కింద ఉద్యోగాలు పొందిన ఇద్దరికి గ్రీవెన్స్ హాలులో సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంలో నమోదైన కేసులో బాధితుడు మాగులూరి రవికుమార్ చనిపోవడంతో అతని భార్య సలోమికి, రోడ్లు భవనాల శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గురవయ్య చనిపోవడంతో ఆయన కుమారుడు భార్గవ్ కుఉద్యోగాలు లభించాయి. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేలా పనిచేయాలని సూచించారు.

దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లాలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో ఖాళీగా ఉన్న పార్ట్‌టైమ్ టీచింగ్ పోస్టులకు భర్తీకి దరఖాస్తుకు గడువు పెంచినట్లు జిల్లా కో ఆర్డినేటర్ జయ తెలిపారు. గురుకులాల్లో ఖాళీల వల్ల విద్యా కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకే తాత్కాలిక నియామకాలకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులు డిసెంబర్ 1 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు, సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు చీమకుర్తి గురుకుల పాఠశాలలో స్వయంగా సమర్పించాల్సి ఉంటుం దన్నారు. పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులను స్వీకరించరని స్పష్టం చేశారు. డిసెంబర్ 2 ఉదయం 11 గంటలకు టీచింగ్ డెమో క్లాస్ అనంతరం ఇంటర్వ్యూ నిర్వహించి కమిటీ ద్వారా ఎంపిక చేపడతారని తెలిపారు.మరిన్ని వివరాలకు చీమకుర్తి గురుకుల పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారానికి 'మీకోసం' యాప్

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే ఆనందబాబు

రైతులతో మాట్లాడుతున్న పర్చూరు వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని కూచిపూడిలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు 'అన్నదాత సుఖీభవ, ఇంటింటికి ప్రచారంలో పాల్గొని రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న పథకాలపై ప్రతి రైతు కుటుంబానికి స్పష్టమైన అవగాహన కల్పించే విధంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ పథకం వలన రైతుల ఆర్థిక భద్రతకు నేరుగా మద్దతు, వ్యవసాయ వ్యయాలు తగ్గించడంలో సహాయం, పంట సారానికి అనుగుణంగా కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందన్నారు. సొంత వ్యవసాయ భూమి కలిగి ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు తీర్చాలని, కుటుంబం వార్షిక ఆదాయ వివరాలు, అర్హత ప్రమాణాలకు సరిపోవాలని అన్నారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి భాను గంగాధర్, ఎఒ పాల్గొన్నారు.

పర్చూరు : రైతుల సమస్యలు పరిష్కరించడానికి 'రైతన్న మీ కోసం' యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభినట్లు ఎడిఎ ప్రవీణ తెలిపారు. 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగులపాలెంలో రైతులను కలిసి వ్యవసాయ అధికారులు పర్యవేక్షించారు. రైతుల వివరాలు యాప్ నందు పొందుపర్చారు. ప్రభుత్వం ఈనెల 29 వరకు 'రైతన్న మీకోసం' కార్యక్రమం చేపట్టిందని చెప్పారు. వ్యవసాయ అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, వాటి స్థితి, రాయితీ, భీమా, మార్కెట్ సమస్యలు తక్షణం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కారంచేడు, పర్చూరు ఎఒలు ఎం నాగరాజు, కె భాస్కరరావు, విఎఎలు పాల్గొన్నారు..

రేపల్లె : రైతుల అభ్యున్నతికే రైతన్న మీ కోసం నవంబర్ 24 నుంచి ప్రారంభం కానుందని ఎఒ ఎ మహేష్ బాబు అన్నారు. మండలంలోని బేతపూడిలో తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావుతో కలిసి 'రైతన్న మీకోసం' వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. సిఎం దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నవంబర్ 24 నుంచి 29 వరకు రైతుల ఇళ్లను సందర్శిస్తారని తెలిపారు. నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు సందర్శనల ద్వారా సేకరించిన డేటా సమీకరించి వాటిపై విశ్లేషణ చేయాలని అన్నారు. డిసెంబర్ 3న 2026-27కు చెందిన కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయడానికి ప్రతీ రైతు సేవా కేంద్రంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనాయని మండలంలో 8క్లస్టర్లలో కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బేతపూడి కొనుగోలు కేంద్రంలో పరిశీలన చేశారు. మండలంలోని బేతపూడి, పేటేరు, సింగుపాలెం, గంగిడిపాలెం, రాజుకాలవ, గుడి కాయలంక, కైతేపల్లి, నల్లూరు రైతు సేవ కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, విఎఎ శివకృష్ణ, విఆర్ఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేమూరు : మండలంలోని రైతు సేవ కేంద్రాల ద్వారా సోమవారం విఎఎలు, విఆర్ఒలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెటర్నరీ సిబ్బంది కలిసి 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రైతుల డేటా సేకరించారు. ఈ సందర్భంగా ఎఒ గల్ల ప్రేమ సాగర్ మాట్లాడుతూ సోమవారం నుండి 29వరకు డేటా సేకరణ జరుగుతుందని అన్నారు. గ్రామంలో రైతులు సర్వేకు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్‌బాబు

రైతుల డేటాను సేకరిస్తున్న వేమూరు ఎఒ ప్రేమ సాగర్

వినతులు స్వీకరిస్తున్న రేపల్లె ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి

వినతులు స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐదు వినతులు వచ్చినట్లు ఆర్డీఒ ఎన్ రామలక్ష్మి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చట్ట పరిధిలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఇంకొల్లు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎవిఎస్ శ్రీనివాసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. రెండు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, ఎంఇఒ శ్రీనివాసరావు, ఎపిఓ బుల్లయ్య, అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ లీలావతి, ఎపిఎం అనురాధ, హౌసింగ్ ఏఈ నటరాజు, ఏఇ జె రామకృష్ణ, సోషల్ వెల్ఫేర్ డిజేకె ఫ్రాంక్లిన్, ఎఇ పి జ్యోతి, మండల సర్వేయర్ సాంబశివరావు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత షుగర్ వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేకువ జామునే వచ్చిన 1231 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. బాధితులు ఎక్కువ సేపు వేచి ఉండ కుండా వేగంగా వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. షుగరు వ్యాధి బాదితులు కేవలం మందులపైనే ఆధారపడకుండా రోజువారీ జీవన విధానం మార్చుకుని షుగర్ నియంత్రణలో ఉంచుకోవాలని వైద్యులు చెప్పారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, కె లింగరాజు, మోహన్, మిత్రల్యాబ్ వలి, గోపాల్ ఏర్పాట్లు చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని యర్రంవారిపాలెంలో శ్రీ జంట నాగేంద్ర స్వామి వారి దేవాలయం నందు నెమలి వాహన ప్రతిష్ట సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు మువ్వల సంజీవరావు, జయశ్రీ సమర్పించారు. మయూర వాహన ప్రతిష్ట ఆదిపూడికి చెందిన పురోహితులు కొండవీటి శ్రీనివాసరావు బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం టిటిడి వ్యాఖ్యాత ఆలూరు శివ కోటేశ్వరరావు వ్యాఖ్యానంతో పురోహితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఒంగోలుకు చెందిన హరికథ శిరోమణి వేదవతిచే శివలీలలు హరికథా జరిగింది. బివి సుబ్బారెడ్డి, జి సింగారెడ్డి, జి నాగిరెడ్డి, వై బ్రహ్మారెడ్డి, బత్తుల కోటిరెడ్డి, న్యాయవాది రావి సత్యనారాయణ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి

మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి - బాపట్ల

బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాపట్ల రవికుమార్ కోరారు. కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్ కుమార్‌కు బీసీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా సిఎం, పిఎంలకు బీసీ రిజర్వేషన్లపై విజ్ఞాపన పత్రాలు అందజేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద రవికుమార్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరపాల్సిన నేపథ్యంలో ముందుగా కులగణన జరపాల్సి ఉందని అన్నారు. ఆ డేటా ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీ కోటా నిర్ణయించాలని అన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే ట్రిపుల్ టెస్ట్ పేరుతో 3 షరతులు విధించిందని అన్నారు. ఆ మూడు షరతులు అధిగమించే విధంగా 50 శాతం పరిమితిని ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయించి, ప్రత్యేక చట్టం రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, శివకుమార్, మారం రవి కుమార్, కంకణాల రాంబాబు, ఉప్పాల కృష్ణ, జగదీష్ విన్నకోట, అవ్వారు సాంబయ్య, తిరువీధుల కాళిదాసు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ప్రజల అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కొండయ్య కోరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుబంధ కమిటీల పనితీరుపై సమీక్ష చేశారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి కమిటీల కార్యకలాపాలు వేగవంతం చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై పార్టీ విధానాలు, అభివృద్ధి ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కౌతరపు జనార్ధన్, టిడిపి నాయకులు గుదంటి చంద్రమౌళి, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేడూరి సత్యనారాయణ

యువకులు వాస్తవాలు గ్రహించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం ఉన్నత పాఠశాల్లో 'సైన్స్, ప్రస్తుత పరిస్థితితుల్లో యువ పాత్ర' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్‌సిఆర్‌పి సొసైటీ రాము ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సొసైటీ కన్వీనర్ మాట్లాడుతూ యువత వస్తావాలు గ్రహించాలని చెప్పారు. షేక్ కరీముల్లా మాట్లాడుతూ యువతను సంప్రదాయాల పేరుతో మూఢ నమ్మకాల వైపు నడిపిస్తున్నారని అన్నారు. ఇది వారి జీవితాల్లో వెలుగులు నింపడం కంటే చీకటి నిపుతుందని చెప్పారు. భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి, హేతువాది పత్రిక ఎడిటర్ మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రోజుల్లో 2వ తరగతి నుంచి పాఠ్యపుస్తకాల్లో పరిసరాల విజ్ఞానం పేరుతోనో, సైన్సు పేరుతోనో పాఠ్యాంశాలు ఉంటున్నాయని అన్నారు. సైన్స్ లక్ష్యం ప్రకృతి సత్యాల ఆవిష్కరణ అన్నారు. సైన్సు ఆవిష్కరించిన ప్రకృతి సత్యాలతో ప్రకృతి అవగాహన పెరుగుతుందని అన్నారు. సైన్స్ అందించిన వాస్తవాల ఆధారంగా మనుషుల జీవన తత్వం రూపొంది, జీవన విధానం మెరుగు పడాలని అన్నారు. సైన్సు చదువుకున్న వారందరికీ ప్రకృతి సత్యాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పాఠశాల, కళాశాల, విశ్వ విద్యాలయాలు, గ్రంథాలయాల్లో సైన్స్ విజ్ఞానం అందుబాటులో ఉంటుందని అన్నారు. సైన్సు అందించే వాస్తవాల ఆధారంగా మూఢ విశ్వాసాలను ప్రశ్నించి నిరాధారమైన వాటిని, సహేతుకమైన వాటిని వదలాలని అన్నారు. అప్పుడే యువత భవిష్య వైజ్ఞానిక సహేతుక ఆలోచనతో తమ జీవన పద్ధతి మెరుగు పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇంకొల్లు రాడికల్ హూమనిస్టు సెంటర్ ట్రెజరర్ నల్లమోతు రాధకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి రాజశేఖర్, బి సురేష్ బాబు, గౌస్, మాబు, డిజె వర్మ, చంద్, విద్యార్థులు సాత్విక, కావ్య, అన్నన్యా, రుచిత, రోహిత్, కార్తీక్ పాల్గొన్నారు.

యోగా రాష్ట్రస్థాయి విజేత ప్రకాశం జిల్లా విద్యార్థిని

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి విజేతగా ప్రకాశం జిల్లా నిలిచింది. జిల్లాకు చెందిన నాయపాము శృతి ప్రథమ స్థానాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అండర్ 14, అండర్ 17 పోటీల్లో బాలికల విభాగంలో విజేతలను ప్రకటించారు. మరో రెండు రోజులు పాటు అండర్ 19 విభాగంలో యోగ పోటీలు జరుగునున్నట్లు తెలిపారు. చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చందలూరు గిరిజ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కృష్ణా జిల్లాకు చెందిన జి శ్రావణి 2వ స్థానం, చిత్తూరు జిల్లాకు చెందిన కె తేజశ్రీ 3వ స్థానం సాధించారు. అండర్ 14 సాంప్రదాయ యోగ బాలుల విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన సురేంద్ర మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. గుంటూరు జిల్లాకు చెందిన కౌశిక్ 2వ స్థానం, వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఆర్ విక్రమాదిత్య 3వ స్థానం సాధించారు. అండర్ 17 ట్రెడిషనల్ బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన క్రాతిక్ రామ్ మొదటి స్థానం, గుంటూరు జిల్లాకు చెందిన కె సంపత్ 2వ స్థానం, విశాఖపట్నంకు చెందిన కె దేవాష్ 3వ స్థానం సాధించారు. అండర్ 14 ఆర్టిస్టిక్ యోగ ఫైర్ బాలికల విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన కుంచాల హెప్సిబా, నాయపాము శృతి మొదటి స్థానం సాధించారు. ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన పి హాసిని, ఎం శ్రీవల్లి 2వ స్థానం, అనంతపురం జిల్లాకు చెందిన కె మోక్షిత, కె మోహిత 3వ స్థానం సాధించారు. అండర్ 17 రిథమికు యోగ ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నంకు చెందిన వాసవి, కౌసల్య మొదటి స్థానం, ప్రకాశం జిల్లా భవ్య శ్రీ, లిఖిత 2వ స్థానం, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన జంగిలాబి, పావని 3వ స్థానం సాధించారు. అండర్ 17 రిథమికు యోగా ఫైర్ బాలుర విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన తులసి సాయి, షాహిద్ ఆఫ్రిద్ మొదటి స్థానం, కడప జిల్లాకు చెందిన ప్రశాంత్, లక్ష్మిత్ 2వ స్థానం, ప్రకాశం జిల్లాకు చెందిన మహేష్, మిల్టన్ 3వ స్థానం సాధించారు. అండర్ 17 ట్రెడిషనల్ యోగ బాలికల విభాగంలో వెస్ట్ గోదావరికి చెందిన భవాని చౌదరి మొదటి స్థానం, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన చైత్ర శివ వాసుకి 2వ స్థానం, అనంతపురం జిల్లాకు చెందిన భరణి 3వ స్తానం సాధించారు. విజేతలకు అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో తహాశీల్దారు పి సింగారావు, ఎంపిడిఒ కె స్వరూపరాణి, ఎస్‌ఐ వినోద్ బాబు, ఎంఇఒ వీరాంజనేయులు, అజిత్ కుమార్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ, పెంట్యాల రామలింగ స్వామి, మాజీ జెడ్పిటిసి కరి సుబ్బారావు, పాఠశాల రిటైర్డ్ హెచ్‌ఎం తాతయ్య, మురకొండ సుబ్బా రావు, హనుమంతరావు, పూర్ణచంద్రరావు, ఊర్మిళాదేవి, రిటైర్డ్ హెచ్‌శ్రీం ఝాన్సీలక్ష్మి, రాజ్ కుమార్, సుబ్బయ్య పాల్గొన్నారు.

యోగా విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎన్‌జిఒ నాయకులు

ఎన్‌జిఒ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - నగరం

ఎపి ఎన్జీజీఒ అసోసియేషన్ చెరుకుపల్లి తాలూకా యూనిట్ కార్యవర్గవ 16 పదవులకు నోటిఫికేషన్ 23న విడుదల చేశారు. నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఓటర్ల జాబితా ప్రదర్శించనున్నారు. ఈలోపు ఎవరైనా మిగిలిపోయిన ఓటర్స్ ఉంటే సబ్స్క్రిప్షన్ రూ.300లు 98667 93624కు ఫోన్ పే ద్వారా చెల్లిస్తూ ఉద్యోగి పేరు, హెూదా, శాఖ, ఎంప్లాయి ఐడి లేక సిఎఫ్ఎంఎస్ ఐడి, మొబైల్ నెంబర్ తెలపాలని కోరారు. డిసెంబర్ 3న రసీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 7న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారని ఎన్నికల అధికారి యు నాగేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ 13న నగరం సిహెచ్‌సి నందు ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు రేపల్లె తాలూకా యూనిట్ అధ్యక్షులు కె అంకమ్మరావు సహా ఎన్నికల అధికారిగా, బాపట్ల జిల్లా అడ్డ హాక్ కమిటీ మెంబర్ బి రాజేష్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రస్తుత అధ్యక్షులు కె సాంబశివరావు, కార్యవర్గానికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ జిల్లా చైర్మన్ పి నాగేశ్వరరావు, కన్వీనర్ బి ప్రసాదరావు, బాపట్ల యూనియన్ అధ్యక్షులు జి ఇస్సాకు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి శేషగిరిరావు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న బుద్ధిష్టు సొసైటీ సభ్యులు

బౌద్ధ అభివృద్ధి పరిధిలో భట్టిప్రోలును చేర్చాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో భట్టిప్రోలు పేరు చేర్చేందుకు జిల్లా యంత్రాంగం, పర్యటక శాఖ రాష్ట్ర అధికారులకు నివేదిక పంపించాలని ఆంధ్ర నవ బుద్దిస్ట్ సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవ రమేష్ రాంజీ కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ డాక్టర్ బి వినోద్ కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ సత్వరమే స్పందించి భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తగిన నివేదికలు అందజేయాలని కోరారు. అఖిలభారత బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్రె కోటయ్య పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న రేపల్లె వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - రేపల్లె

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ వైసిపి టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరిరావు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ బహుళ జాతి సంస్థలకు రూ.కోట్ల విలువైన భూములు నామమాత్రంగా కట్టబెట్టడం, ప్రతినెల రూ.10వేల కోట్లు అప్పు చేయడం చేతనైన సిఎంకు పేదల కోసం వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం చేతకాలేదాని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిత్రాల ఓబేదు, పట్టెం శ్రీనివాసరావు, నీలం వీరేంద్ర, సముద్రాల ప్రభుకిరణ్, నీల నాంచారయ్య, వీసం నాగలక్ష్మి, కౌన్సిలర్ ఆనంద్, ఆల రాజ్‌పాల్, ఖాదర్, ఖుద్దూస్, గౌస్, లాకత్ బాషా, నాగిశెట్టి పవన్ పాల్గొన్నారు.

చీరాల : మండలంలోని పాత చీరాలలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వం వైద్య కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కాలేజీలు ప్రైవేటీకరించడం ప్రజలకు తీవ్ర నష్టం చేస్తుందని అన్నారు. ప్రజల కోసం అందించిన ఆరోగ్య హక్కులను ప్రభుత్వం దెబ్బతీస్తుందని విమర్శించారు. ప్రజల మద్దతుతోనే ఈ నిరసన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న కరణం వెంకటేష్

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎస్‌టియు ఆధ్వర్యంలో మండలంలోని గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 5వ జిల్లా స్థాయి ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష సోమవారం నిర్వహించారు. ఈ పరీక్షకు బాపట్ల, గుంటూరు జిల్లాలో 400కుపైగా విద్యార్థులు హాజరై మాక్ పరీక్ష రాశారు. పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటో, మెడల్, ప్రశంసా పత్రం బహుకరించారు. ఈ పరీక్షలో ముట్లూరు జెడ్‌పి హైస్కూలు విద్యార్థిని డి గాయత్రి 132, ఎం సిద్ధి 131, ఈపూరుపాలెం ఎపి మోడల్ స్కూలు విద్యార్థి ఏ చైతన్య 127 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ముట్లూరు జెడ్‌పి హైస్కులు విద్యార్థిని ఎన్ భార్గవి, వి చరణ్, రేపల్లె హైస్కూలు విద్యార్థిని మేఘన, ముట్లూరు స్కూలు విద్యార్థిని బివి ప్రకాష్, భావనశ్రీ, పేటేరు స్కూలు విద్యార్థిని ఎ లోహితచరణ్, ఈపూరుపాలెం ఎపి మోడల్ స్కూలు విద్యార్థి అభిరామ్‌కు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో హెచ్‌ఎం కె కవిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్ష రాసి సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్షిప్ పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్టియు ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యార్థులకు మేలు కలిగేలా పోటీ పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పరీక్షలో వచ్చిన మార్కులు అంచనా వేసుకొని డిసెంబర్‌లో జరగబోయే ఎన్ఎంఎంఎస్ పరీక్షలో మరిన్ని మార్కులతో విద్యార్థులు స్కాలర్షిప్ పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరీక్ష పత్రం రూపకల్పన చేసిన ప్రసాద్, సుబ్బారావు, చెరుకుపల్లి పాఠశాల హెచ్‌ఎం కె లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కె కిరణ్, ప్రధాన కార్యదర్శి ఎస్ వేణుగోపాలరావు, ఎస్‌కె కరిముల్లా, మల్లెల వెంకట శ్రీనివాసరావు, కె జగన్మోహనరావు, ఆసిఫ్ అలీ, తాత రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మాక్ టెస్ట్ జిల్లా స్థాయి విజేతలు

మాట్లాడుతున్న ఫార్మ కంపెనీ ప్రతినిధి

సెయింట్ ఆన్స్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ముంబాయి ప్రధాన కేంద్రం కలిగిన అలింబిక్ ఫార్మసూటికల్స్ లిమిటెడ్ ఎంబిఎ, ఫార్మసి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. అలింబిక్ ఫార్మసూటికల్స్ లిమిటెడ్ 1907లో స్థాపించిన బహుళజాతి కంపెనీ అన్నారు. కంపెనీ ప్రతినిధులు మొదటగా కంపెని ఆవిర్భావం, ఉత్పత్తి కేంద్రాలు, ఉద్యోగుల వివరాలు, ఎంపిక కాబోయే విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలు, భాధ్యతలు, కంపెని కల్పించే సౌకర్యాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాంగణ ఎంపికల్లో బి ఫార్మసి నుండి 100మంది, ఎంబిఎ నుండి 50 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రు.3లక్షల జీతం, ఇతర అలవెన్సులు ఇస్తారని ఎంపికల అధికారి ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు.


వధూవరులను అభినందిస్తున్న అశోక్‌బాబు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని వలివేరులో నన్నే పాగా వారి వివాహానికి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇంచార్జ్ వరికోటి అశోక్ బాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచ్ గాదె శివరామ కృష్ణారెడ్డి, దాట్ల మోహనరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయమ్మ

శిశుమరణాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

శిశు మరణాలు తగ్గించేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో శిశు మరణాలపై సమీక్ష సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భవతి పేరు నమోదైనప్పటి నుండి వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. గర్భవతులు తీసుకోవాల్సిన అదనపు ఆహారం, పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మొదటి నుండే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సహజ కాన్పు చేయించుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. కాన్పు తర్వాత నవజాత శిశువు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పాలని అన్నారు. అంగన వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా గర్భిణీల సమాచారం తెప్పించుకుని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పుట్టిన బిడ్డకు వ్యాధి నిరోధక టీకాల చేయించే అంశాలు ముందు నుంచే అవగాహన కల్పించాలని అన్నారు. క్రమం తప్పకుండా టీకాలు వేయించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఆరోగ్య వంతమైన సమాజానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇమినైజేషన్ జిల్లా అధికారి రత్న మన్మోహన్, సౌజన్య, లలితా రాజేశ్వరి, మౌనిక, సుగుణమ్మ, పరమేశ్వరి, పిహెచ్‌సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ
లేబర్ కోడ్స్‌న రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజాబాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్‌న నోటిఫై చేయాలనే చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మిక వర్గాల హక్కులు క్షీణించే ప్రమాదం ఉందన్నారు. ఎస్‌పిఇ యాక్ట్ 1976ను యథావిధిగా కొనసాగించాలన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు నిర్దిష్టమైన పని విధానాన్ని రూపొం దించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఎస్ఆర్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్.చిరంజీవి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు సిద్ధబాషా, అరుణ్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ మీటింగ్‌కు నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ : డిసెంబరు5న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణకు ఎయిడెడ్ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలని టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కోడూరు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ గ్రాంట్ విడుదల చేసి, అందులో 20 శాతం నిధులను ఈ కార్యక్రమానికి వినియోగించు కోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలలకు మాత్రం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఎయిడెడ్ పాఠశాలకు గ్రాంటు లేకుండా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం కష్టమని తెలిపార. . ఎయిడెడ్ పాఠశాలలు కూడా ప్రభుత్వం నిర్దేశించినట్టే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో భాగమేనని గుర్తుచేశారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ
సమగ్ర శిక్షా విభాగంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మద్దతు ప్రకటించాయి. జెఎసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ యు కళ్యాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు షరతుల మేరకు విద్యారంగంలో పలు సంస్కరణలు చేపట్టి విద్యా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నట్లు విమర్శించారు. విద్యారంగంలో కాంట్రాక్టు, అవుట్ సోర్స్, పార్ట్ టైమ్ పేరుతో నియామకాలు చేపట్టి వెట్టి చాకిరీ చేయించుకునే ప్రయత్నం ప్రయత్నిస్తున్నట్లు దుయ్య బట్టారు.ఎన్నికల సమయంలో ఈ విభాగంలో పని చేస్తున్న సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి, ప్రభుత్వం ఏర్పాటు అయి 18 నెలలు గడిచినా సమస్యల ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలుకు కమిటీ వేస్తామని ప్రకటించిన హామీ అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. 90శాతం హామీలు అమలు చేశామని వేడుకలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల హామీల అమలు గురించి ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.శేషయ్య మాట్లాడుతూ సర్వశిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలన్నారు. మినిమం టైం స్కేల్ అమలు చేసి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జెఎసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ కళ్యాణి మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈపిఎఫ్, గ్రాట్యూటీ, పెన్షను వంటి ప్రయోజనాలు అమలు చేయాలన్నారు ఆరోగ్య బీమా వర్తింపజేయాలన్నారు. మెడికల్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని టీచర్స్ డిఎస్‌సి మరియు రెగ్యులర్ పోస్టుల నియామకాల్లో సమగ్ర శిక్షా ఉద్యోగులకు తగిన సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 10న రాష్ట్రవ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జెఎసి రాష్ట్ర నాయకులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం. హరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు పివి.మహేష్, ట్రెజరర్ ఎస్‌కె.జాన్ సైదా, సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా
'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో వచ్చిన అర్జీలకు సకాలంలో, గడువులోపు నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించార. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. కలెక్టర్ వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కారం చేయాలని ఆదేశించారు. అర్జీ దారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చేయలేని అర్జీలను ఎందుచేత అర్జీలు పరిష్కారం కాలేదన్న సమాచారాన్ని అర్జీదారులకు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నా రు. ప్రజలు ఎవరైనా రెండు పర్యాయాలు మించి అర్జీలు ఇస్తే నమోదు సమయంలోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. గతంలో వారిచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు వస్తాయన్నారు. వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేతలకు నిత్యవసర సరుకులు, పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డిఆర్‌ఒ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్‌డిఒ పి.గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గడవులోపు అర్జీలకు పరిష్కారం : ఎస్‌పి

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోపు పరిష్కరిస్తామని ఎస్‌పి ఉమా మహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 62 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను ఎస్‌పికి విన్నవించుకున్నారు. ఎస్‌పి అర్జీదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచారించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలన్నార. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్‌పి పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి : సిఐటియు

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ప్రజాశక్తి ఒంగోలు సిటీ
పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పిజిఆర్ఎస్ లో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం. రమేష్, ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన శ్రీను ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లాలో 2000 మందికి పైగా పనిచేస్తున్న కార్మికుల్లో అధిక శాతం అట్టడుగు వర్గాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.18,000- 21,000 లకు బదులు రూ.9,000-12,000 వేతంగా ఇస్తున్నారని తెలిపారు. గ్రీన్ అంబాసిడర్లకు కేవలం రూ.6,000 చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 5 నుంచి 15 నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నార. దీంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. క్రిస్మస్ పండుగకు ముందే బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ అంబాసిడర్లకు హెల్త్ అలవెన్స్‌తో కలిపి నెలకు రూ.10,000 వేతనం చెల్లించాలన్నారు. ప్రతి బుధవారం ఒక పూట సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.ఇశ్రాయేల్, రత్నకుమార్, బాలగురవయ్య, చలమయ్య, రామారావు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి చేయూత : కలెక్టర్

కారు అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ
స్వయం ఉపాధికి ప్రభుత్వం చేయూతనందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి సష్టి పథకం (పిఎంఇజిపి) కింద మంజూరైన రెండు కారు యూనిట్లను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వ్యక్తిగత వ్యాపారులకు మొత్తం పెట్టుబడిలో 35 శాతం సబ్సిడీ(గరిష్టంగా రూ.10 లక్షలు) ఇస్తున్నటఉల తెలిపారు. అర్హులైన యువత, వ్యాపారాభిలాషులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలన్నారు. ఈ పథకం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ టి. నారాయణ, డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.